# వృశ్చికరాశి

## విశాఖ 4 వ పాదము, అనూరాధ 1, 2, 3, 4 పాదములు, జ్యేష్ట 1, 2, 3, 4 పాదములు

ఈ రాశివారికి గురుడు జులై 13 వరకు 9 వ స్థానములో లోహమూర్తి, తదుపరి 10 వ ఇంట లోహమూర్తిగానే సంచరించును, శని ఈ సంవత్సరమంతయు జన్మమున లోహమూర్తిగా సంచరించును. రాహువు జనవరి 29 వరకు 11 వ ఇంట తామ్రమూర్తి, తదాది వత్సరాంతము 10 వ ఇంట తామ్రమూర్తి. కేతువు జనవరి 29 వరకు 5 వ ఇంట తామ్రమూర్తి, తదుపరి 4 వ ఇంట తామ్రమూర్తిగా సంచరించును.

ఈ రాశివారి ఈ సంవత్సరము గ్రహ సంచారము అంత అనుకూలముగా లేదు. శుభకార్యముల వలన ఆర్ధిక ఇబ్బందులు తద్వారా మానసిక అశాంతి కలుగును. చేయాలుకునే ప్రతిపనిలో ఆటంకములు, నిరాశ నిస్పృహలు కలుగుతాయి. అయితే సంవత్సర ప్రారంభములో గృహ నిర్మాణ పనులు సఫలమవుతాయి. జులై 14 నుండి గురువు దశమ స్థాన సంచారము వలన ధనమునకు ఇబ్బందులు, అకాల విరోధములు, దుబారా ఖర్చులు, అధికమవుతాయి. దీనికి తోడు శని జన్మ సంచారము వలన ఆలోచనా శక్తి లోపించడము, చేయు పని యందు శ్రద్ధ లేకపోవడము మూలకముగా పై అధికారులచే మాటలు, వృత్తి, వ్యవహార, వ్యాపారాలలో కొత్త కొత్త చికాకులు, స్థాన చలనము, హృదయ సంబంధిత అనారోగ్య సూచనలు, వైద్య ఖర్చులు అధికము. బంధు మిత్రులతో అకారణ తగాదాలు, మాట పట్టింపులు, మీరు మంచి మాట్లాడినా ఎదుటివారికి ఇబ్బందిగానే వుంటుంది. ఈ సంవత్సరము యెంత మౌనముగా వుంటే అంత మేలు,

దూర ప్రాంత ప్రయాణములు, ఆర్ధికముగా ఇబ్బందులు ఉన్నను ఏదో ఒక రూపములో ధనము చేతికి అందును, మిత్రుల వలన చెడు వ్యసనములు, పాపకార్య ఆసక్తి, సంఘములో అగౌరవము, ఇక జనవరి 29 తరువాత రాహువు దశమ స్థాన సంచారము వలన ఇంకా ఇబ్బందులు మీరు మంచి వ్యక్తులు అనుకున్న వారు కూడా మీకు హాని తలపెట్టుతారు. ఆరోగ్య విషయములో చాలా జాగ్రత్తలు అవసరము, వ్యాపారులకు ప్రదమార్ధము మేలు చేకూరుతుంది. వ్యవసాయ దారులకు శ్రమకు తగిన ఫలితములు పొందలేరు, విద్యార్ధులు మానసిక అశాంతికి గురిఅవుతారు, చదువుపై సరియైన దృష్టి పెట్టలేక ఇబ్బందులు పడుతారు, రాజకీయ నాయకులు తమ స్వయంకృత అపరాదములచే ప్రజలచేత చీత్కారింప బడుతారు, ఇంజనీర్లు, యంత్ర, తిల, తైల అపర వ్యాపారులకు తగిన సమయము, లాయర్లు ఇతర వృత్తి ఆధారిత వారందరికీ ఇబ్బందులు. అన్ని రంగములవారికి ఖర్చు, ఆదాయములు సమపాళ్ళలో వుంటాయి.

ఈ రాశి వారు ముఖ్యముగా విద్యార్ధులు హయగ్రీవ ఆరాధన చేయుట మంచిది, ప్రతి నిత్యమూ వెంకటేశ్వర స్వామివారి ఆరాధన చేయుట మంచిది, శనైశ్చరునికి తిలాభిషేకము, జపములు చేయించు కొనుట మంచిది, స్త్రీలు ప్రతి నిత్యమూ మనిద్వీప వర్ణన చేయుట వలన గృహములో శాంతి వాతావరణము నెలకొంటుంది. సుబ్రహ్మన్యేశ్వర ఆరాధన విశేష ఫలము.



www.sakalapoojalu.com